మహబూబ్‌నగర్
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## మద్యం బెల్టు షాపుల నిర్వాహకుల అరెస్టు, బైండోవర్



తహసిల్దార్ ముందు బెల్టు షాపుల నిర్వాహకులను బైండవర్ చేసిన దృశ్యం

**పెద్దమందడి,నవంబర్ 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు తో పాటు పలు గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం బెల్టు షాపులను నిర్వహిస్తున్న 9 మందిని అరెస్టు చేసి తహసిల్దార్ సంధ్య ముందు బైండోవర్ చేసినట్లు కొత్తకోట ఎక్సైజ్ సీఐ ఓంకార్ తెలిపారు. శనివారం తమ సిబ్బందితో వెల్టూరులో దాడుల నిర్వహించగా మద్యం విక్రయిస్తున్న వారిని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. తహసిల్దార్ ముందు మొదటి సారి బైండవర్ చేయడం జరిగిందని రెండవ సారి మద్యం విక్రయిస్తూ పట్టుబడితే జైలుకు తరలిస్తామని సీఐ తెలిపారు.

### గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**అమరచింత,నవంబర్ 05 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలకు సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో 5వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. అలాగే 6నుండి 3సంవత్సరాల పిల్లలకుబాలామృతం పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చదువుతో పాటు ఆటల ద్వారా విద్యను బోధించాలని ఆమె అన్నారు.

### దేవరకద్ర మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 1021 కింలాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికితీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.1853 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1501 ధర పలికింది. అలాగే 242 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1709 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1603 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## పోడు భూముల సర్వేను పూర్తిచేసి
# ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



పోడు భూములలో పర్యటిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 05 ప్రభాతవార్త:** పోడు భూములకు పట్టాల జారీకై క్షేత్రస్థాయిలో ఆర్వోఎఫ్ఆర్ చట్టం ద్వారా నిర్వహించిన పోడు భూముల సర్వేను పూర్తి చేసి ఆన్‌లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబందిత అధికారులకు ఆదేశించారు. శనివారం వనపర్తి మండలంలోని పెద్దగూడెం తాండ పోడు భూములను, ఆన్‌లైన్ డేటా నమోదును ఆమె ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోడు భూముల క్లెయిమ్‌ల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మండలంలోని సంబందిత గ్రామాలకు సర్వే బృందాలు వెళ్లిపోడు భూముల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఆర్వోఎఫ్ఆర్ మొబైల్ యాప్ ద్వారా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆమె అన్నారు. వనపర్తి మండలంలో పెద్దగూడెం తాండాలో పోడు రైతుల నుండి 230 దరఖాస్తులు అందాయని, 417.35 గుంటలపోడు భూమిని సర్వే చేసినట్లు, ఇందులో 113 దరఖాస్తులు పరిశీలించినట్లు ఆమె తెలిపారు. వనపర్తి మండలంలో మొత్తం 1,897 దరఖాస్తులు స్వీకరించామని 3,448.18 గుంటల భూమి సర్వే పూర్తి చేసినట్లు 89.46% పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి రోజు మండలాల వారిగా దరఖాస్తులను పరిశీలించాలని, పూర్తి చేసిన పనులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. మండల ప్రత్యేక అధికారులు పనులు పర్యవేక్షిస్తూ ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని ఆమె అన్నారు. సాగు చేస్తున్న ఏ వ్యక్తి నష్టపోకుండా చూడవలసిన బాద్యత అధికారులపై ఉందని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రామకృష్ణ, ట్రైబల్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ రాజేందర్ గౌడ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను కలిసి వినతిపత్రం అందిస్తున్న వాసవి యువజన సంఘం సభ్యులు

## వాసవికన్యకా పరమేశ్వరి గుడిని కూల్చకుండా చూడాలి

**వనపర్తి టౌన్,నవంబర్ 05 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా గాంధీచౌక్ లో గల శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని కూల్చకుండా చూడాలని కోరుతూ బీజేపీ వనపర్తి జిల్లా ఇన్చార్జ్ బోసు ప్రతాప్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ, అనుబంధాల సంఘాల నాయకులు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా తనను కలిసిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు సహకరిస్తూ పునాతనమైన, మహిమగల ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి గుడిపి కూల్చివేయకుండా హిందూ సంఘాలను సమన్వయం చేస్తూ ఐక్యంగా పోరాటం చేయాలని, మీ పోరాటానికి బీజేపీ పార్టీ వనపర్తి జిల్లా, పట్టణ శాఖలు ఎల్లప్పుడు కూడా మద్దతుగా నిలబడతాయని సూచించారు. ఆర్యవైశ్య, అనుబంధ సంఘాల నాయకులు తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ కలిసిన వారిలో యువజన సంఘం సభ్యులు వెంకటేష్, గోవిందు, భరత్, మహేష్, శివ, చందు, సురేష్, మనోజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



గుడిబండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గుడిబండలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రాథమిక రైతు సేవా సహకార సంస్థ అధ్వర్యంలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. దాశానికి అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ భాసిల్లుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధి చెందిదన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మండల నాయకులతో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రైతులతో ఎమ్మెల్యే ఆల మాట్లాడి అన్ని సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్ యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ దోకూర్ నరేందర్‌రెడ్డి,రైతు సమితి అధ్యక్షుడు కొండారెడ్డి,సర్పచ్ ఎద్దుల జ్యోతి, యంపీటీసీ కిష్టన్న,సర్పంచులు సక్కరి అంజనేయులు,శ్యాంసుందర్‌రెడ్డి,శివరాజ్,నాయకులు ఉప్పరిసత్యం, భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీనివాస్‌రెడ్డి,బ్యాంకు సీఈఓ శ్రీనివాసులులతో పాటు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడిసన్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**అమరచింత,నవంబర్ 05 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన అజ్జపాగు ప్రవీణ్ కుమార్, సింధూశ్రీ, సాక రాహుల్ ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో మెడిసన్ సీటు సాధించారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి నివాసంలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులను శాలువాలతో దేశాయ్ ప్రకాష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. బీడీ, చేనేత రంగంలో పని చేస్తున్న తల్లిదండ్రుల పిల్లలు ఉన్నతస్థాయికి ఎదగడం అభినందనీయమని మంచిగా చదువుకొని కన్న ఊరికి పేరు తెవాలని ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.నాగభూషణం గౌడ్, శ్యామ్ ఉన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
### -సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామి

**వెల్దండ, నవంబర్ 05, ప్రభాతవార్త:** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామి అన్నారు. శనివారం వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామంలోని రైతు వేధిక వద్ధ సర్పంచ్ ఉప్పు అపర్ణ తిర్మల్‌రావు అధ్యక్షతన మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలకు వెళ్లకుండా ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలని, రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసే క్రమంలో వాస్తవమైన విషయాలను పొందుపర్చాలని, అవాస్తవాలు రాస్తే సమస్య పరిష్కారానికి ఆలస్యమవుతుందన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే ఇరు వర్గాలపై కేసు నమోదు చేస్తామన్నారు. గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా జడ్జీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జీని శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిందం కృష్ణయ్య, సీనియర్ న్యాయవాదులు వి.లక్ష్మణశర్మ, శివకుమార్, పీఎల్‌వీ, మండల లీగల్ సర్వీసెస్ వాలంటీర్ విష్ణు సాగర్, ఉప సర్పంచ్ రాజునాయక్, శ్రీనివాసాచారి, వెంకటేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఇండ్లులేని పేదలకు స్థలాలు ఇవ్వాలి

**అమరచింత,నవంబర్ 05 ప్రభాతవార్త:** ఇండ్లులేని పేదలకు స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్ గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో దుంపాయికుంట లో గత రెండు నెలలుగా కొనసాగుతున్న ఉద్యమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇండ్లలేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25 ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న పట్టాలు పొందిన వారికి స్థలాలు చూపడం లేదని అధికారులు ఎన్ని హామీలు ఇచ్చిన అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జోక్యం చేసుకొని పేదలకు న్యాయం చేయాలని ఆయన ఎమ్మెల్యే ను కోరారు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత 2నెలలుగా ఉద్యమాలు చేస్తున్న అధికారులు స్పందికపోవడం బాధాకారమ ని, స్థలాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.వెంకటేష్, అజయ్, రమేష్, బుచ్చన్న, శ్యామ్‌సుందర్, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న లబ్దిదారులు



దేవరకద్రలో మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆల

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం మృతుడి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. స్థానిక రైల్వే స్టేషన్ ఏరియాలో ఇటీవల రాఘవేందర్‌రెడ్డి అనే యువకుడు గు ండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ఆల మృతుడి ఇంటికి వెళ్ళి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుడు రాఘవేందర్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు కొండశ్రీనివాస్‌రెడ్డి కొండభాస్కర్‌రెడ్డి,ఉప్పరిసత్యం, కొండల్, ఖాజా, నాగిరెడ్డి,మెడికల్‌షాపు రాము,బాల్‌రాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా కట్టను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



బీజేపీ కట్టను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

**అమరచింత,నవంబర్ 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగల్‌కడ్‌మార్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి బీజేపీ జెండా కట్టను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు కుర్వ హరీష్ తెలిపారు. గ్రామంలో బీజేపీ పార్టీకి పెరుగుతున్న ఆతరణ చూసి ఓర్వలేక బీజేపీ కట్టను పూర్తిగా ధ్వంసం చేశారని బీజేపీ కట్టను కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయన అమరచింత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అలాగే బీజేపీ పార్టీ జెండా కట్టను కూల్చిన వారిపై చర్యలు తీసుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర్వరాజు, క్యామ భాస్కర్, తులసిరామ్, చెన్నకేశవ రెడ్డి, కోటేష్, చిన్న రాములు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్
### నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి
### కొత్త జిల్లాకు కోట్ల నిధులు విడుదల

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 05 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన జిల్లాను ఏర్పాటు చేస్తూ ఆ జిల్లాలో ఉండాల్సిన వసతులు కల్పించడం కొరకు కోట్ల నిధులు నారాయణపేట జిల్లాకు విడుదల చేశారని అలాంటి అభివృద్ధి ప్రదాతకు జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలో సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోలేదని అలాంటి మండలాన్ని కనీసం తహసిల్దార్ కార్యా లయం అయినటువంటి మండలాన్ని నేడు ఒక సుందర మండలంగా నూతన విధానాలతో అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా పోటీపడుతున్న మండలమని జిల్లాలోని డిగ్రీ కాలేజ్ ని నేడు ధన్వాడ మండలంలో ప్రారంభించడం జరిగిందని ఆ ఘనత సీఎం కేసీఆర్ కాలేజీ ప్రారంభించిన మూడు రోజులలోనే తరగతులు ప్రారంభించిన చరిత్ర టీఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా ఎస్‌డీఎఫ్ నిధుల నుండి ప్రత్యేకంగా కోట్లలో అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ఘనత సీఎం ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు, జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## పట్టణాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవంబర్ 05, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నా రు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీల్లో అభివృద్ధి పను లకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఎమ్మెల్యే జైపా ల్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుం దన్నా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక ఐటి శాఖ మాత్యులు కేటీఆర్ పట్టణాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. అనంతరం మున్సి పల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ పట్టణంలో చాలా అభివృద్ధి పనులు చేపడుతు న్నామని, పట్టణంలో నూతనంగా నిర్మించిన స్లాటర్ హౌస్‌ను ప్రారంభించామన్నారు. 8వ వార్డు గచ్చు బావి నుంచి నాగర్‌కర్నూల్ రోడ్డు వరకు డ్రైన్ నిర్మాణం, 14వ వార్డు మెట్రో ఫోటో స్టూడియో నుంచి రాంరెడ్డి చికెన్ సెంటర్ వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం, 17వ వార్డు ఎల్లికల్ రోడ్డు నందు సీసీ డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు బాలు నాయక్, సూర్యప్రకాష్‌రావు, గోరటి శ్రీని వాస్, గోపిరెడ్డి లక్ష్మిరాం రెడ్డి, బావండ్ల మంజుల మధు, ఏజాస్, సైదులుగౌడ్, బోజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్‌గౌడ్, కొండూర్ గోవర్ధన్, మధు, చిన్న, కిశోర్‌రెడ్డి, నూనె శ్రీనివాస్, హన్మనాయక్, రాజు, వెంకటేష్, ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తుంది
### జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి సురేష్



ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 05 ప్రభాతవార్త:** రైతులు ఆయిల్‌ఫామ్ పంటసాగు మెలకువలపై అవగాహన కల్పించేందుకురైతు విజ్ఞాన యాత్ర ఉపయోగపడుతుందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్ సూచించారు. శనివారం భద్రాది కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావు పేట లోని ఆయిల్‌ఫామ్ నర్సరీలు,తోటలు తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య కంపెనీ ఏఈఓలు, జిల్లా అధికారులు సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత విజ్ఞాన యాత్రలో భాగంగా ఫ్రీ యూనిక్ ఆయిల్‌ఫామ్ కంపెనీ, జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా నుండి 34మంది రైతులు, వ్యవసాయ అధికారులు, ఉద్యానశాఖ అధికారులు ఆయిల్‌పామ్ సాగు పై అవగాహన పొందినట్లు ఆయన తెలిపారు. వివిధ దశలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల తోటలని సందర్శించి, సాగు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయ సాగులోని మెళకువలు తెలుసుకొని, ఆధునిక సాంకేతికతతో అధిక దిగుబడి పొందేందుకు ఈ విజ్ఞాన యాత్ర ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. వనపర్తి జిల్లాలో 3వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 718 మంది రైతులు, 2,528 ఎకరాలకు తమ వాటా మొత్తాన్ని చెల్లించడం జరిగిందని ఆయన సూచించారు. ఇందులో 520 మంది రైతులు, 2వేల ఎకరాల్లో డ్రిప్ సౌకర్యం ద్వారా ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తుందని ఆయన సూచించారు. ఆయిల్‌పామ్ సాగుతో పాటు అంతర పంటలను సాగు చేయవచ్చునని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, నవంబర్ 05, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ రాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని శనివారం గ్రామ సర్పంచ్ రాంచంద్రారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు హరికిషన్‌నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వ్యక్తిగత సహాయంగా రూ.7వేలు అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.



క్రికెట్ అందజేస్తున్న దృశ్యం

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత

**వెల్దండ, నవంబర్ 05, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టు తాండకు చెందిన విద్యార్థులకు, యువకులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అందజేసిన స్పోర్ట్స్ కిట్‌ను ఫౌండేషన్ సభ్యులు దేవీలాల్ క్రీడాకారులకు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## కుక్క కాటుతో బాలుడికి తీవ్ర గాయాలు



కుక్క కాటు గురైన బాలుడు

**అయిజ,నవంబర్ 05 ప్రభాతవార్త:** పట్టణంలో టీచర్ కాలనీ సమీపంలో కుక్క కాటుకు బాలుడు గాయాలపాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన వెంకటేష్ కుమారుడు 7ఏళ్ల శ్రీమాన్ ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లాడు. ఇంతలో కుక్క బాలుడు దగ్గరికి వెళ్లింది. కుక్కను చూసి బాలుడు పరిగెత్తడానికే ప్రయత్నించాడు. అంతలో పిక్క పట్టి గట్టిగా కరిచింది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటంబ సభ్యులకు సమాచారం అందించడంతో గాయాల పాలైన బాలుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

## పుణ్యక్షేత్రాలను సందర్శించిన ఆర్యవైశ్య మహిళాభక్తులు



ఆలయంలో ఆర్యవైశ్య మహిళాభక్తుల

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** జిల్లాలోని గంగాపూర్.మీనాంబరం పుణ్యక్షేత్రాలను దేవంద్రకు చెందిన ఆర్యవైశ్య మహిళాభక్తులు సందర్శించారు. ఈ సందర్బంగా ఆయా దేవాలయాలలో వారు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.అలాగే వనభోజనాలు చేశారు.

## ఘనంగా సామూహిక వ్రతాలు

**ఇటిక్యాల,నవంబర్ 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామాలయంలో శనివారం ఆలయ అర్చకుడు దత్తుస్వామి ఆధ్వర్యంలో భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతంలో నాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొని స్వామివారి కృపను పొందారు.



నోడల్ ఆఫీసర్ సత్యనారాయణను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ నాగేంద్ర

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**చిన్నశంకరంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులు పట్టుదలతో చదవాలని జిల్లా నోడల్ ఆఫిసర్ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ పార్టీలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదవి ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లితండ్రులకు మంచి పేరు తిసుకరవాలని అన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు కళాశాల మంచి వేదిక అని, కేవలం చదువులోనే కాకుండా క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటిలో కూడ ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని రైతుల వద్దే తూకం వేయాలి



డిప్యూటీ తహసీల్దార్ మహేందర్‌గౌడ్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం కార్యవర్గ సభ్యుడు నాగేంద్ర

**చిన్నశంకరంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త:** రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యాన్ని తూకం వేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధి గ్రామంలో కళ్లాలు లేక రైతులు రోడ్డుపైనే ధాన్యాన్ని ఆరబోశారని, కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తరలిస్తేనే తూకం చేస్తారని నిర్వాహకులు తెలిపారని అన్నారు. ధాన్యాన్ని తరలించాలంటే రైతులు హామాలీ డబ్బుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ఉన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలి వెళ్లిన కాంగ్రెస్ యూత్ నాయకులు



భారత్ జోడో యాత్రకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ యూత్ నాయకులు

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలోని గడి పెద్దాపూర్ వద్ద జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు, భారత్ జోడో యాత్రకు మండల పరిధిలోని సంగాయిపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు దర్జి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ యూత్ నాయకులు భారీగా వాహనాల్లో నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు.

## మూఢనమ్మకాలపై పోలీసు కళాబృందం అవగాహన

-ఎస్ఐ హరీష్



కనువిప్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ హరీష్

**మర్కుక్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మూఢనమ్మకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగివుండాలని పోలీస్ కళాబృందంతో కనువిప్పు కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ హరీష్ తెలిపారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలకేంద్రం మర్కుక్‌లో శుక్రవారం రాత్రి పోలీస్ కళాబృందం సభ్యులు బాల్‌నర్సు, రాజు, రవీందర్, తిరుమలలు ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాటలు, మాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యేవిధంగా కనువిప్పు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ హరీష్ మాట్లాడుతూ ఎల్ఈడి స్క్రీన్, వీడియో, ఆడియో ద్వారా మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సైబర్ నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలు అడిగితే తెలియపర్చకూడదని, వాట్సాప్‌ల ద్వారా అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెస్సేజ్‌లను ఓపెన్ చేయకూడదని, సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని లేదా టోల్‌ఫ్రీ నెంబర్లు 1930, 100, 112లకు ఫోన్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

హుస్నాబాద్, నవంబర్5, ప్రభాతవార్త

రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం రోజున భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ హుస్నాబాద్ మార్కెట్ యార్డులో రైతులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి బ్యానర్‌పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ వాగ్ధానాన్ని నెరవేర్చాలని, వివిధ కారణాల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా చూసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేటట్లు చూడాలని కోరారు. రైతు సమస్యల పరిష్కారం విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మేలుకొల్పే విధంగా భారీ బహిరంగ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** రాబోవు రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లాలో రాహుల్ గాంధీ నిర్వహించే భారత్ జోడో పాదయాత్రకు మండలం నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. సంగారెడ్డి జిల్లా గడి పెద్దాపూర్ వద్ద జరిగే రాహుల్ గాంధీ బహిరంగ సభకు, భారత్ జోడో పాదయాత్రకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రంగంపేటకు చేరుకొని రంగంపేట బస్‌స్టాండ్ నుండి భారీ ర్యాలీగా జై కాంగ్రెస్.. జై రాహుల్ గాంధీ అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి మారెల్ల అనిల్, సొసైటీ డైరెక్టర్ పుల్లబోయిన మల్లేశం, సర్పంచి సంతోష ఎల్లేశంలు మాట్లాడుతూ కొల్చారం మండలంలో రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు ప్రజల నుండి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి భారీ స్పందన లభించడం సంతోషకరమని, రాబోవు రోజుల్లో కొల్చారం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగదరం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చందపురం మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆగంగౌడ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, యువజన కాంగ్రెస్ మండల నాయకులు చిలక ప్రభాకర్, నవీన్, తుక్కాపూర్ వార్డు సభ్యులు యాదగిరి, సీనియర్ నాయకులు రాములు, సోషల్ మీడియా ఇంచార్జి ఆయిలి నవీన్, అల్లి చందు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్



పశువులకు ఉచిత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న దృశ్యం

## పశువులకు ఉచిత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు

**కొల్చారం, నవంబర్5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో శనివారం జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, సర్పంచి ఉమారాణి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో పశువులకు ఉచిత ముద్ద చర్మ (ఎస్ఎస్‌డీ) వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి తీవ్ర వేరే రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నందున మన తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఈ వ్యాధి సోకకుండా ముందస్తుగా వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని పశు పోషకులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య మాట్లాడుతూ ఈ వ్యాధి సూక్ష్మాతి సూక్ష్మ క్రిమి అయిన వైరస్ వలన సోకుతుందని తెలిపారు. ఈ వానయధి గోజాతిలో ఎక్కువగా సోకుతుందని, దోమలు, పిడుదుల, గోమార్లు, ఈగల వలన వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి సోకిని పశువుల్లో ఆకలి మందగించి గంగడోలు, కాళ్ల వాపు రావచ్చుని, రెండు మూడు రోజులు జ్వరం వస్తుందన్నారు. శరీరంపై గుండ్రంగా దదుదలు, కురుపులు వస్తాయని, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. కావున పశు పోషకులు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ వ్యాధి నివారణ టీకాలే వేయడం జరుగుతుందన్నారు. పశుపోషకులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహిపాల్, పశుమిత్ర లక్ష్మి, గ్రామ పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, నవంబర్5 ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్ధతు ధర పొందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు అక్కంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వెన్నంటే ఉంటుందని, రైతులకు మద్ధతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే లభిస్తుందన్నారు. అందుకు ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్ధతు ధరలను ప్రకటించడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ చందర్, సర్పంచులు శేఖర్, భాగ్యమ్మ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సీఈవో సిద్ధయ్య, ఎంపీడీవో జగదీశ్వరచారి, తహశీల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడితో పాఠశాలలకు మహర్ధశ : ఎంపిపి

**మర్కుక్, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ సంతరించుకుందని, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పాఠశాలలకు మన ఊరు మన బడి ద్వారా నిధులు మంజూరవుతున్నాయని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.25 లక్షలతో మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన విద్యార్థులకు అందుతుందని తెలిపారు. మన ఊరు మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు లక్షలు వెచ్చించి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మల్లేశం, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, కాంట్రాక్టర్ ఉప్పరి యాదగిరి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.




పాములపర్తి పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి



వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్

**నర్సాపూర్, నవంబర్ 5 .ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో శనివారం నర్సాపూర్ వెలుగు మండల సమాఖ్య అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈవరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలో వెలుగు మండల సమాఖ్య అధ్వర్యంలో 10 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో మొదటగా నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించామని తెలిపారు. ఈమేరకు రైతులందరు ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ తో పాటు సిసి దేవిసింగన, మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదిర్శ గీత, అకౌంటెంట్ కొండి మల్లేషం, ఆపరేటర్ ఎస్ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి బోల్తా

పలువురికి తీవ్రగాయాలు

**నర్సాపూర్, నవంబర్ 5 .ప్రభాతవార్త:** కారుఅదుపుతప్పి బ్రిడ్జి పై నుండి కిందబోల్తా పడగా పలువురికి తీవ్రవగాయాఇన సంఘటన సంగారెడ్డి ప్రదాన రోడ్డులో గల నర్సాపూర్ మండలం ఆవంచ సమీపంలో చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు పలువురి కథనం ప్రకారం ..... సంగారెడ్డి పట్టనానికి చెందిన నర్సింలు, బుచ్చమ్మ, నాగమని, సువర్ణ, సంధ్య తో పాటు మరి కొంత మంది కలిసి శివ్వంపేట మండలంలోని చాకరి మెట్ల హనుమానన ఆలయానికి పూజల కోసం వస్తున్నారు. ఈక్రమంలో ఆవంచ స్టేజీ సమీపంలోకి రాగానేకారు అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి కిందకు బోల్లా పడింది. కారు పల్టీలు కొట్టడంతో టైర్లు పైకి అయ్యాయి. అక్కడే పంటపొలాల్లో ఉనన ఆవంచ గ్రామానికి చెందిన రైతులు వెంటనే వచ్చి వారిని కారులతో నుండి బయటకు తీశారు కాగా కారులో ఉన్న వారికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు ఆవంచ రైతుల బయటకు తీసిన అనంతరం 108 కు సమాచారం అందించగా వెంటనే రాగా వారిని నర్సాపూరన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరిలించి చికిత్సలు జరిపించారు. ఈ ప్రమాదం జరిగిన తీరును బట్టి చూసెనంత చాలా మంది మృతి చెందేవారని అనిపిస్తుంది. పంటపొలాల్లో ఉనన రైతులు స్పందించడంతో వీరంతా మృత్యువాత పడకుండా తీవ్ర గాయాలతో బయటపడ్డారు.

## మునుగోడులో తెరాస అభ్యర్ధి విజయం ఖాయం

**ములుగు, నవంబర్ 5 (ప్రభాతవార్త):** మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ములుగు మండల ఎంపిపి పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ములుగులో విలేకరులతో మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, పేద ప్రజల కోసం అనుక్షణం ఆలోచించే ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, తెరాస ప్రభుత్వాన్ని ఢీకొనే సత్తా ఏ పార్టీకి లేదని ఎన్ని ఎన్నికలు వచ్చినా విజయం కెసిఆర్ ప్రభుత్వానిదేనని, తెరాస పార్టీ ప్రత్యర్థులు మునుగోడులో మునిగేది ఖాయమని ఆమె అన్నారు.

## మెడిసిటీ సేవలు అభినందనీయం

మిరుదొడ్డి, నవంబరు5, ప్రభాతవార్త

మెడ్‌సిటి హైదరాబాద్ వారు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడం అభినందనీయమని వీరారెడ్డిపల్లి సర్పంచ్ పన్యాల వెంకట రెడ్డి అన్నారు. శనివారం రోజున మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో మెడ్‌సిటి ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా హరి ,వైద్య సిబ్బంది ఉప సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలి

-హుస్నాబాద్ సివిల్ జడ్జి శివరంజిని

హుస్నాబాద్, నవంబరు5, ప్రభాతవార్త

తల్లితండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచితే సమాజంలో నేరాలను అరికట్టవచ్చని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ మండలంలోని న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని హాజరై మాట్లాడుతూ నాలుగున్నర లక్షల లోపు సంవత్సర ఆదాయం ఉన్న వారికి కోర్టు కేసుల పరిష్కార విషయంలో న్యాయ సహాయాన్ని అందించడానికి ప్రతీ మండలంలో న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కక్షిదారులకు ఉచితంగా సేవలు అందిస్తుందని, ఇందులో కూడా సమస్య పరిష్కారం కాకుంటే కోర్టులో ఏ విధంగా కేసు వేయాలో సలహాలు ఇస్తుందన్నారు. 1నుండి 18 సంవత్సరాల లోపు అబ్బాయిలు, అమ్మాయి నేరానికి పాల్పడినా వారిపై ఫోక్సో చట్టం కింద శిక్షించడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌తో పాటు ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, ఎగ్గోజు సదానందం, కిరణ్, శ్రీదేవితో పాటు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## ప్రభుత్వం చివరి ధాన్యపు గింజవరకు కొంటుంది : ఎమ్మెల్యే

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకే ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ మేరకు రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కేంద్రాలను ప్రారంబించారు. ఈమేరకు మండల పరిధిలోని తుజాల్‌పూర్, తిరుమలపూర్, బ్రాహ్మణపల్లి, అచ్చంపేట, నర్సాపూర్, కాగజ్‌మద్దూర్, నత్నాయపల్లి, గూడెంగడ్డ, తుల్జారాంపేట్, పెద్దచింతకుంట, ఇబ్రాహింబాద్ తదితర గ్రామాల్లో పిఏసిఎస్, ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలు అధికంగా పండాయన్నారు. దీంతో ప్రభుత్వం అందుకు అనుగుణంగా రైతుల అభివృద్ధి కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు పంటలపై మద్దతు ధరలు అబించేందుకు గాను ఈ కొనుగోలు కేంద్రాలకు తాము పండించిన దాన్యాన్ని తరిలించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ౧తులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 2060 మద్దతు ధరలను నిర్ణయించామన్నారు. ఈ మేరకు రైతులు మధ్య దళారీలను వద్ద మోసపొవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెల్లండించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్, జడ్పిటిసీ బాబ్య నాయక్, మండల తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, పట్టణ కమిటీ అధ్యక్షులు బిక్షపతి, కౌన్సిలర్ రాంచందర్, సర్పంచ్‌లు గాలి శ్రీరాములు, కవిత, మహ్మద్ ఇస్రత్‌పాతీమా, సామ్యానాయక్, గుండె శివకుమార్, సురేశ్‌గౌడ్, శివకుమార్, పిఏసిఎస్ డైరక్టర్ కృపాచారి, నాయకులు నడిపి రవి నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## బిజెపి ది బ్లాక్ మెయిల్ రాజకీయాలు

మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి దే విజయం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి , పక్కన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దే విజయమని పేర్కొంటు ఇక్కడ బిజెపి పార్టీది బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసిందని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడులో బిజెపి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తు ఓట్లు పొందాలని చూసిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలతో అక్కడి ప్రజలు టిఆర్ఎస్ పార్టీ పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారని దీంతో మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి దే విజయమని ఆయన వెల్లడించారు. అంతేగాక దేశంలో కూడ టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించి తెలంగాణాలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రవేశ పెట్టి దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ రానున్న రోజుల్లో ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. బిజెపి పార్టీ పట్ల ప్రజలు విముఖత చూసుతున్నారని త్వరలో బిజెపి కి చరమగీతం పాడతారని అన్నారు. ఏదిఏమైనా మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందన్నా ధీమాను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వ్యక్తం చేశారు.

## గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలి

ఆవంచ సర్పంచ్ కరుణాకర్



ఆవంచలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కరుణాకర్ తదితరులు

**నర్సాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త:** గ్రామబివృద్ధి కోసం గ్రామస్తులందరు తనకు సహకరించాలని సర్పంచ్ కరుణాకర్ అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్‌డ్రైపేజీ కాలువల నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ కరుణాకర్ భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్బంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు కూడ బాగస్వామలు కావాలన్నారు. అంతేగాక గ్రామాన్ని స్వచ్ఛ్‌గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముందు రావాలన్నారు. గ్రామస్తులందరు పూర్తి సహకారం అందిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యపడుతుందని సర్పంచ్ కరుణాకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందలు కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే

మిరుదొడ్డి, నవంబరు5, ప్రభాతవార్త

రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి పారదర్శకతతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శనివారం రోజున మండంలోని ధర్మారంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి గజ్జల సాయిలు, జడ్పిటిసి లక్ష్మి, ఎఎంసి చైర్మెన్ వల్లాల సత్యనారాయణ, సర్పంచ్ గూళ్ల పుష్పభాగులతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని పంటను కోసిన రైతులు తమ పొలాల వద్దనే ఆరబెట్టుకుని సెంటర్‌కు తీసుకురావాలని రైతులకు సూచించారు. తూకం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పూర్తి పారదర్శకంగా కొనుగోలు చేయాలని ఐకెపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్, ఎంపిడివో రాజిరెడ్డి, ఎపిఎం కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు దుర్గారెడ్డి, మైసయ్య పాల్గొన్నారు.

